



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 13 ఆగస్టు 2025 పేజీలు 10


# రాబోయే 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలి

- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి
- ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూమ్ చేరేలా చూడాలి
- ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- ఎక్కడ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదు
- తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 12)ః భారీ వర్షాల కారణంగా సహాయక చర్యలు చేసేందుకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రము హైదరాబాద్ నుండి రాబోయే భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, కలెక్టర్ లకు అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ట్రాన్స్ఫార్మర్ లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గతంలో ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడింది అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ లో ప్రమాద స్థాయికి నీరు చేరిన చోట ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అలెర్ట్ చేయాలీ వర్షాల నేపథ్యంలో మూడు కమిషనరేట్ లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలన్నారు. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలన్నారు. మన వ్యవస్థలో 24 గంటల్లో 2 సీఎం.మీ వర్షంను దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి, క్లౌడ్ బరస్ట్ సమయాల్లో మిగతా 3లో




# దొంగ ఓట్లపై పోరాడుదాం..!

- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం
- మోడీకి తొత్తుగా ఎన్నికల కమీషన్
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12): దేశ వ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతుందని, ఇది దేశ సమగ్రతకు ముప్పులాంటిదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నికల కమీషన్ మోదీ సర్కార్‌కు తొత్తుగా వ్యవహకరిస్తుందని, ప్రజాసామ్య పరిరక్షణకు అందరూ కలసి పోరాడుదామని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెచ్చిన కుటుంబానికి చెందిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ పట్ల కేంద్రం వ్యవహరిస్తున్న తీరును ఆయన ఖండించారు. దేశ వ్యాప్తంగా ఓట్ల చోరికి నిరసనగా చే పట్టిన పోరాటానికి ప్రజల నుండి బారీ స్పందన వస్తుందన్నారు. పార్లమెంటులో ఓట్ల చోరీకి సంబందించి సాక్ష్యాధారాలతో సహా మాట్లాడితే మోదీ ఆదేశాలతో ఎన్నికల కమీషన్ నోటీసులు జారీ చేసి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలని పోరాడుతున్నామని అలా కాకుండా విచ్చల విడిగా అనేక నియోజకవర్గాల్లో బీజేపి గద్దెనెక్కిందని విమర్శించారు. మిగతా 2లో

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ

**జూనియర్ అసిస్టెంట్ సుజాత**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 12)ః వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ సోదాలు కలకలం రేపాయి. రెవెన్యూ శాఖ పరిధిలోని ఈ సెక్షన్లలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ సుజాత అనే మహిళ ఉద్యోగిని రూ.15,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టు కున్నారు. ఏసీబీ సోదాల అనంతరం ఉమ్మడి రంగారెడ్డి ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మీడియాతో పూర్తి వివరాలు వెల్లడించారు. మిగతా 3లో

# కాలగర్భంలో కలిసిపోనున్న కొత్తచెరువు

- ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ చుక్క నీరు రాకుండా దారులన్నీ మూసేశారు
- స్థానికులు ప్రజాప్రతినిధులు కలిసి ఎంతోమందికి ఉపయోగపడే చెరువుని నామరూపాలు లేకుండా చేస్తున్నారు
- విలువైన చెరువులు కబ్జా కి గురవుతుంటే నిద్రమత్తులో ఇరిగేషన్ రెవెన్యూ శాఖ
- కొత్తచెరువును కాపాడాలని హైడ్రాలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 12) రాష్ట్రమంతా భారీ వర్షాలు కురవడంతో చిన్న చిన్న వాగులు కుంటలు చెరువులు నిండుకుండలా మారాయి. కానీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గుడా గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 66 లో గల కొత్త చెరువులో చుక్క నీరు కూడా చెరువులోకి రావడం లేదు . ఈ ప్రాంతంలో అన్ని చెరువులలో జలకల సంతరించుకుంటే. కొత్త చెరువు మాత్రం ఎడారిగా మారడం పై పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులోకి వర్షం నీరు వచ్చే తూములను అన్నిటిని ఎవరికి తోచినట్టు వారు కబ్జాలు చేయడం వలన వర్షం నీరు చెరువు లోకి చేరడం లేదన్నారు. కొత్తచెరువు చుట్టూ వందలాది నివాసాలకు బోరు బావులలో నీరు రావాలంటే కొత్త చెరువులో వర్షపు నీరు వస్తేనే బోరు బావిలో అడుగంటకుండా ఉంటాయని అవగాహన లేకపోవడం దుర దృష్టకరమని వెల్లడించారు. మిగతా 2లో

# హైదరాబాద్‌లో భారీ వర్షాలు

**మేడ్చల్, సైబరాబాద్ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు : కలెక్టర్ మను చౌదరి హెచ్చరిక**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు,12): వాతావరణ శాఖ ప్రకటన మేరకు రాబోయే మూడు రోజులు (ఆగస్టు 13 నుంచి 15 వరకు) హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆజ్ఞాపించారు. ముఖ్యంగా నగరంలోని ఉత్తర ప్రాంతాలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, సైబరాబాద్ ప్రాంతాలు మిగతా 3లో

సూర్య
www.suryaa.com

బుధవారం
13 ఆగస్టు 2025

# రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 12) : రైతుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడలో ది తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో 2 కోట్ల 50 లక్షల రూపాయలతో నిధులతో నిర్మించిన ఆధునిక గోదాములను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.రైతులు తమ పంట ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకోవడానికి గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రైతులు నిల్వ చేసుకున్న ధాన్యాన్ని న్యాయమైన ధరలకు అమ్ముకునే అవకాశాలు పెరుగుతాయన్నారు.సంఘ సభ్యుల సంక్షేమం కోసం మరిన్ని సౌకర్యాలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మరెడ్డి, సంజీవ రెడ్డి, చేపల యాదగిరి, కృష్ణరెడ్డి, కొండ్రు స్వప్న శ్రీనివాస్,శీలం లక్ష్మమ్మ, సొసైటీ సీఈఓ వై.రాందాస్, గడ్డన్నారం మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర చారి,ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పీటిసి భూపతిగళ్ళ మహిపాల్, నాయకులు బిళ్ళకంటి శేఖర్ రెడ్డి, మంకాల దాస్, సొసైటీ సిబంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చేలా సహకరించాలని మందకృష్ణ మాదిగకు మెమోరండం అందజేత



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 12) :ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 250 గజాల ఇంటి స్థలాన్ని, 25వేల పెన్షన్ హామీలను వెంటనే నెరవేర్చేలా రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తుచేసేలా తమకు సహకరించాలని మంగళవారం టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు హయత్ నగర్ మండలం పరిధిలోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో కలిసి మెమోరండంను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్,టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జోర్కా రామ్ ముదిరాజ్, బట్టీల రవీందర్, ఎర్ర రవీందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లపై పోరాడుదాం..!

**మొదటిపేజీ తరువాయి...** రాహుల్‌గాంధీ సందించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాదానం చెప్పి తీరాలన్నారు. పోలీసుల ద్వారా పోరాటాలను అణచివేయవచ్చు కాని ప్రతి పక్షాల గొంతు నొక్కలేరన్నారు. 300 మంది ఎంపిలు ఏకమై నిరసన ప్రదర్శన చేస్తుంటే బీజేపి ప్రభుత్వం గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అనేక చోట్ల దొంగ ఓట్ల జాబితా నమోదవుతున్నాయన్నారు. నందిగామ మండలం మొదళ్లగూడ గ్రామంలో సహితం అనేక దొంగ ఓట్లు నమోదయ్యాయన్నారు. గ్రామానికి సంబందం లేనివారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉంటే ఫామ్ 7 ద్వారా దరఖాస్తు చేస్తే కోర్టుకు వెల్లి స్టే తెచ్చుకున్నారని ఆరోపించారు. ఓ యూనివర్సిటీకి సంబందించి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు చెందిన విద్యార్థులకు కూడా ఓటు హక్కు కల్పించారని విమర్శించారు. తను చేసిన కుట్ర ఎక్కడ బయటపడుతుందోనని ముందుగా హైకోర్టుకు వెల్లి స్టే తెచ్చుకున్నారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, నాయకులు కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, రఘు నాయక్, జంగా నర్సింహ్మ యాదవ్, అగ్గనూరి భస్వం, కొంకళ్ల చెన్నయ్య, చంద్రశేఖర్, బాల్‌రాజ్‌గౌడ్, ఇబ్రాహిం, శ్రీను నాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ కోసం వెల్లి అదృశ్యమైన గృహిణి



### పోలీసులకు ఫిర్యాదు- కేసు నమోదు

కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12): సోదరులకు రాఖీ కట్టి వస్తానని ఇంటి నుండి బయలు దేరిన గృహిణి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన సంపంగి మల్లేష్‌కు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని సిలార్‌పల్లికి చెందిన గీతతో ఏడాది క్రితం వివాహం జరిగింది. అయితే రాఖీ పండగ నేపద్యంలో ఈ నెల 8న తన సోదరులకు రాఖీ కట్టేందుకు పుట్టింటికి వెలతానని బయలుదేరింది. వివాహిత గీత దగ్గర ఫోన్ లేకపోవడంతో అదే రోజు సాయత్రం భర్త సంపంగి మల్లేష్ తన మామకు ఫోన్ చేసి వాకబుచేయగా ఇంటికి రాలేదని తెలిసింది. తెలిసిన బందువుల వద్ద వెతికినా ఆచూకీ లబించలేదు. గత ఆరు నెలల క్రితం కల్వకుర్తి మండలంలోని సంధ్యాపురం గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్‌తో ఇంట్లో నుండి వెల్లిపోవడంతో పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి మందలించారు. ప్రస్తుతం తన భార్య కనిపించకపోవడం వెనక మల్లేష్ యాదవ్ హస్తం ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ గృహిణి భర్త సంపంగి మల్లేష్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కేశంపేట సిఐ నరహరి తెలిపారు.

# కాలగర్భంలో కలిసిపోనున్న కొత్తచెరువు



**మొదటిపేజీ తరువాయి...** ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి తీరుతుంది. చెరువులోకి వర్షపు నీరు చేరడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్న ప్పటికీ కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం చెరువు లో మట్టి పోసి పార్కు స్థలంగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్టు చెరువు స్థలంలో సే ద తీరడానికి బల్లలను సైతం ఏర్పాటు చేశారని అసహనం వ్యక్తం చేశారు. స్థానికులకు నిత్యవసరాలకు నీరే లేకపోతే ఎలా బ్రతకగలుగుతామని అని ఆలోచన లేకపోవడం బాధాకరమని అన్నారు. కొత్తచెరువును కాపాడాలని పలుమార్లు వార్తా కథనాలు వచ్చినప్పటికీ అధికారులు పట్టిం చుకోకపోవడంతో. దీన్ని అదునుగా చేసుకొని చెరువును పూర్తిగా కబ్జాకు యత్నిస్తున్నారు. చెరువుని కాపాడాలని హైడ్రాలో ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ ,ఇరిగేషన్, హైడ్రా శాఖ అధికారులు నిద్రమత్తును వీడి కొత్తచెరువుని కాపాడాలని కోరుతున్నారు.



# నేటి నుంచి అభయాంజనేయ స్వామి ఉత్సవాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12): ఈనెల 13నుంచి 18 వరకు తంగడపల్లిలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టమహోత్సవాలు, పోచమ్మతల్లి, నాగబంధ నాభిశిలా విగ్రహా ప్రతిష్ట కార్య క్రమాలు నిర్వహి స్తున్నట్లు మాజీ సర్పంచులు అనూ షసత్తయ్యగౌడ్, రాములు అన్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రాణః ప్రతిష్ట మహోత్సవం, పూజా కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పాఠశాలకు ఆర్థిక సహాయం అందజేత



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12) : మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రసూన్ కన్‌స్ట్రక్షన్ యజమాని యెన్నం గోపాల్‌రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులకు రు.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు మంగళవారం ఆయన పాఠశాలను సందర్శించి సమస్యల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. యెన్నం గోపాల్ రెడ్డి దృష్టికి పాఠశాలలో ఒకటి నుండి ఎనమిది తరగ తులున్నా పూర్తి స్థాయిలో భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తీసుకువెల్లారు. గ్రామస్థులు రాజకీయ పార్టీలకు అతీతంగా సహకరిస్తే తన కుమారుడు యెన్నం ప్రసూన్‌కుమార్ రెడ్డి స్మారకార్థం పాఠశాల భవనాన్ని సొంత ఖర్చులతో నిర్మించి ఇస్తానని ఉపాధ్యాయులకు, గ్రామస్థులకు గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో యువకడి మృతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12): వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరుగువస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామానికి చెందిన శివకుమార్ (22) రోజు మాదిరిగానే గ్రామ పరిధిలో గల తమ వ్యవసాయ పొలంలో పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటి కి తిరిగి వస్తుండగా ఎదరుగా వస్తున్న వాహనం ఢీకొట్టింది. దీంతో శివకమార్ తలకు తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

### అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ను సన్మానించిన కొండ్రు పురుషోత్తం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 12) : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును మంగళవారం బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి కొండ్రు పురుషోత్తం రాష్ట్ర కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా కార్యాలయ కార్యదర్శి నందు రాజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధిపై సీఎం రేవంత్ సమీక్షా

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):**
కొడంగల్ నియోజకవర్గంలో పలు ఆలయాల అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షించారు. కొడంగల్, దౌల్తాబాద్ మండల కేంద్రాల్లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాలు, కోస్గిలోని శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఆరు ఎకరాల విస్తీర్ణంలో టీటీడీ తరహాలో కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనను సీఎం ఆమోదించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన డిజైన్‌లను అధికారులు సీఎంకు వివరించారు. ప్రాకార మండపం, మాడ వీధులు, భూ వరాహ స్వామి ఆలయం, గర్భగుడి, మహా మండపం డిజైన్‌లను అధికారులు సీఎంకు చూయించారు. డిజైన్‌లపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. రాతి కట్టడాలతో ఆలయాలను అద్భుతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శులు శేషాద్రి శ్రీనివాసరాజు, కార్యదర్శి మాణిక్‌రాజ్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావ్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

# విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి...

- విద్యా సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి
- బాలల సంఖ్యపై సమగ్ర సర్వే చేసి వాస్తవికతను నిర్ధారించాలి
- ఉపాధ్యాయులకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలి
- సాధన ఎన్జీవో డైరెక్టర్ చిక్కు మురళీమోహన్


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు మురళీమోహన్, అన్వర్ పాషా

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):**
రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని.. రాష్ట్రంలో కేవలం 32 శాతం మాత్రమే అమలవుతుందని సాధన ఎన్జీవో డైరెక్టర్ చిక్కు మురళీమోహన్ పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలోని డైట్ కళాశాలలో యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ యాదవ్‌తో కలిసి బాలల హక్కుల పరిరక్షణ, విద్యా సామర్థ్యాలపై సామాజిక సంస్థలకు, కార్యకర్తలకు విద్యాహక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలయ్యేందుకు ప్రభుత్వం ఒక పంచవర్ష ప్రణాళిక విధానాన్ని రూపొందించాలని తెలిపారు. విద్యా సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర జనాభాలో బాలల జనాభా సుమారు 40 శాతానికి పైగా ఉందని, బాలల సంఖ్యపై సమగ్రమైన సర్వే నిర్వహించి, బాల కార్మికుల సంఖ్యను వాస్తవికంగా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్లో ప్రాథమిక మాధ్యమిక విద్యారంగాలకు 10% బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 18 ఏళ్లలోపు బాల బాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్య అందేలా చట్ట సవరణ చేయాలని కోరారు. పాఠశాలల్లో ఉన్న ఖాళీలను గుర్తించి తక్షణమే భర్తీ చేయాలన్నారు. పిల్లలు లేరనే సాకుతో పాఠశాలను మూసే ప్రయత్నాలను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు రెమీడియల్ టీచింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా ఉపాధ్యాయులకు స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ తరగతిలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. మండల, జిల్లా స్థాయిలో అకాడమిక్ రిసోర్స్ టీంలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసి.. బాలల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని కోరారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రమేష్ యాదవ్, ఎహెచ్ టీయూ హెడ్ కానిస్టేబుల్ అలీమోద్దీన్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ నర్సింహులు, సఖీ సెంటర్ కోఆర్డినేటర్ యశోద, లీగల్ కౌన్సిలర్ సుమలత, షీటీం ప్రతినిధి రేష్మ, డైట్ కళాశాల సూపరింటెండెంట్ హస్సేన్ సయ్యద్, ధారూర్ మాజీ సర్పంచ్ చంద్రమౌళి, సంస్థ ప్రతినిధులు అంజయ్య, ఆసీమ, రోజా, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

## -బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి

**ధారూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):**
జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గట్టెపల్లి ఎంపీటీసీ పరిధిలోని గట్టేపల్లి,రాంపూర్,రుద్రారం గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో గట్టెపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,మండల పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత 20 నెలల క్రితం అబద్ధపు హామీలతో ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు.



రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ఇవ్వలేదన్నారు.
రైతు భరోసా 15000 రూపాయలు అని ఇవ్వకుండా రైతులను మోసం చేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచన విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కదోవ పట్టిస్తూ హైదరాబాద్ నుండి ఢిల్లీకి ఢిల్లీ నుండి హైదరాబాద్ కు 50 సార్లు తిరుగుతూ సమయన్ని గడుపుతూ వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్ నాయక్,రైతు బందు అధ్యక్షుడు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు చంద్రమౌళి,మాజీ కోఆప్షన్ ఆఫీస్,మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్,మాజీ సర్పంచులు పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్ సుజాత

*మొదటిపేజీ తరువాయి...*
నవాబ్ పేట మండలం, వట్టిమినపల్లి గ్రామానికి చెందిన ఓ రైతుకు రెండు ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉన్నది. అట్టి భూమిని పట్టా భూమి అంటూ ఓ రియాల్టర్ కబ్జా చేసే ప్రయత్నం చేశాడు. దాంతో బాధితుడు నవాబుపేట తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లగా, కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డర్ కాపీ తీసుకురావాలని ఎమ్మార్వో తెలిపారు. దాంతో ఆర్డర్ కాపీ కోసం కలెక్టర్ కార్యాలయంలో బాధితుడు అర్జీ పెట్టుకున్నాడు. కలెక్టర్ కార్యాలయం రెవెన్యూ శాఖ పరిధిలోని ఈ సెక్షన్ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ సుజాత అట్టి ఫైల్ కలెక్టర్ టేబుల్ మీదకి వెళ్లాలి అంటే రూ.5,000 లంచం ఇవ్వాల్సిందని డిమాండ్ చేసింది. చేసేదిలేక రూ.5,000 ఆన్లైన్ పేమెంట్ చేయడం జరిగింది. కలెక్టర్ నుంచి వచ్చిన ఆర్డర్ కాపీ మళ్లీ తిరిగి తాసిల్దార్ కార్యాలయానికి పంపాలి అంటే మరో రూ.20,000 డిమాండ్ చేసింది. రూ.20,000 ఇచ్చుకోలేనని రూ.15,000 ఇస్తానని బేరం కుదుర్చుకున్నాడు. అనంతరం బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించగా మంగళవారం జూనియర్ అసిస్టెంట్ సుజాతకు రూ.15,000 లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ ఆనంద్ కుమార్ వెల్లడించారు. ఈ కేసును పూర్తి విచారణ జరిపి, సుజాతతో పాటు ఎవరు ఉన్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షాలు

*మొదటిపేజీ తరువాయి...* ఈ వర్షాలకు ఎక్కువగా దొరికే అవకాశం ఉందని చెప్పారు.వివరాల్లోకి వెళితే, కొన్ని ప్రాంతాల్లో 10 నుంచి 15 సెం.మీ వరకు వర్షపాతం నమోదు అవ్వబోతోంది. అలాగే కొన్నిచోట్ల 20 సెం.మీ వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా రాకపోకలు, జలమయము సృష్టించే అవకాశముంది. అందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల భద్రత కోసం సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలింపులు నిర్వహించాలని ఆదేశించారు.ప్రజల సురక్ష కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేపడుతుందని కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. అందుకే, ఆగస్టు 13 నుండి 15 వరకు వాతావరణ సూచనలపై జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# రాబోయే 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలి

*మొదటిపేజీ తరువాయి...* పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి పరిస్థితులనుబట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలన్నారు. ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలి.సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలన్నారు. అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయొద్దని తెలిపారు. సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్సు అనంతరము జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ... సి యం సూచనల మేరకు అధికారులు ,సిబ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లా లో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని , 08416235291- 7995061192 నెంబర్లు ఏర్పాటు చేసి 24గంటలు సిబంది షిఫ్టుల వారిగా డ్యూటీ లో ఉంటారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అన్ని శాఖల అధికారులు తదితరులు పలగోన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన

## కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి



**దోమ,మేజర్ న్యూస్ (ఆగస్టు 12):**
దోమ మండల పరిధిలో ని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సర్పణి హనుమయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేయడం జరిగింది.డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కృషితో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును 60.000 రూ బాధితునికి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో శంకర్, పెంటయ్య, వెంకటయ్య, శివరాం, నాసిర్. తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం సైనికుల త్యాగాలను స్ఫూర్తి తీసుకోవాలి





కందుకూరు మేజర్ న్యూస్, (ఆగస్టు 12) : దేశం కోసం సైనికుల ప్రాణత్యాగాలను యువకులు స్ఫూర్తిగా తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ లు అన్నారు. బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ గౌడ్, రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్ ఆధ్వర్యంలో మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలోపాఠశాలలు, కళాశాల విద్యార్థులతో పెద్ద ఎత్తున పాల్గొని, "భారత్ మాతా కి జై నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ సైనికులత్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుచేసుకుంటూ, వారికిఅన్ని విధాలా మద్దతు తెలపడం మన కర్తవ్యం.ప్రతి భారతీయుడిలో దేశభక్తి, ఐక్యతా భావంపెంపొందించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వంకృషి చేస్తోందని, ప్రతి పౌరుడు ఈ స్వాతంత్ర్యదినోత్సవం రోజున తన ఇంటి పైభాగంలో త్రివర్ణపతాకాన్ని ఎగరవేయాలి," అని సూచించారు. "భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానానికి ఎదగడంగర్వకారణమన్నారు. త్వరలోనే మన దేశం విశ్వగురుస్థానాన్ని సాధిస్తుందని దీనికి ప్రధాన కారణంప్రధాని నరేంద్ర మోడీ కృషి, దృఢసంకల్పమని పేర్కొన్నారు.ఈరోజు భారత్ ప్రపంచంలో ముందంజలోనిలిచిందని, సైనికుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రతి భారతీయుడు స్వాతంత్ర్య దినోత్సవాన్నిఉత్సాహంగా జరుపుకోవాలన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడం మనందరి బాధ్యత, అనితెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మంద పాండు, మాజీ ఎంపిటీసీ బక్క మల్లేష్, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, నాయకులు కళ్లెం సుధాకర్ రెడ్డి, సామల దయాకర్ రెడ్డి, ఢిల్లీ అనిల్ ,తాళ్ల నరేందర్, అరుణ్, రవీందర్, శ్రీశైలం ,అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలి

## -డిఆర్‌డిఏ డిపిఎం నర్సింలు



కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు12): కొత్తగా స్వయం సహాక సంఘాలను ఏర్పాటు చేయాలని డిఆర్‌డిఏ డిపిఎం నర్సింలు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్యాలో గ్రామ సంఘాల కార్యవర్గాల సభ్యులకు, గ్రామ సంఘం సహాయకులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి-2025 కార్యక్రమంలో భాగంగా కోటి మంది మహిళాలను స్వయం సహాయక సంఘాల నెట్‌వర్క్‌లోకి తీసుకురావడం, వారిని కోటీశ్వరులుగా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు ఉండి, గతంలో ఏ సంఘంలో లేని మహిళలను 10 నుంచి 15 మందిని గుర్తించి, కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 60 సంవత్సరాల పై బడిన వారి కోసం వృద్ధ మహిళా సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారి ఆరోగ్య రీత్యా, వారికి తగినట్లుగా జీవనోపాధులు కల్పించడం జరుగుతుందని, అలాగే కొందుర్గు మండలంలో కేవలం రెండు దివ్యాంగుల సంఘాలు మాత్రమే ఉన్నాయని, కొత్తగా మరి కొన్ని దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కిశోర బాలికలను సంఘాలలో చేర్పించాలని, గ్రామ స్థాయిలో ఓటర్ల జాబితా, జాబ్ కార్డుల జాబితా, రేషన్ కార్డు జాబితా, ఇంటి పన్నుల చెల్లింపు జాబితాలను తీసుకొని దానిలో 18 సంవత్సరాలు పైబడిన మహిళలను గుర్తించి, వారు స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారా, లేరా నిర్ధారించుకొని, లేని వారి జాబితా తయారు చేసి, వారిని మహిళా సంఘాల్లో చేర్పించాలని, గ్రామంలోని ప్రతి ఒక్క కుటుంబం సంఘాల పరిధిలోకి వచ్చే విధంగా పని చేయాలని సూచించారు. మంగళవారం నుంచి ఈ నెల 30 వ తేదీ వరకు కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం భారతమ్మ, ఉపాధ్యక్షురాలు ఆగిర్యాల భారతమ్మ, కోశాధికారి లక్ష్మీనర్సమ్మ, సీసీలు నర్సింలు, సరళ, లక్ష్మీ, జంగయ్య, వివోఏలు శ్రీనివాస్, కారుకొండ సూధాకర్, నాగలింగం, రాంచంద్రయ్య, కృష్ణయ్య, సాయిలు, యాదమ్మ, లక్ష్మీ, మహేశ్వరి, వెంకటేష్, జ్యోతి, మాధవి, మానస, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రత్యేకత



మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఆగస్టు12): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ,రాష్ట్రవ్యాప్తంగా ఆషాఢ, శ్రావణ మాసం తెలంగాణ పల్లె లో బోనాల ఉత్సవాలు ఉన్నాయని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ పురపాలక సంఘం రావిరాలలో శ్రీ సూర్య గిరి రేణుక ఎల్లమ్మ ఆలయం 42వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కళ్యాణం, అగ్నిగుండాలు, బోనాల ఉత్సవాల సందర్భంగా సబితాఇంద్రారెడ్డి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..... కరోనా మహమ్మారితో గత ఏడాది బోనాల ఉత్సవాలు ఆనవాయితీగా నిర్వహించాలని కరోనా తగ్గుముఖం పట్టడంతో ఈ సంవత్సరం భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం వల్ల మన సాంప్రదాయాన్ని చాటి చెప్పిందని పేర్కొన్నారు . కరోనా నుండి యావత్ మానవాళిని కాపాడలని ప్రార్థిద్దాంమని తెలిపారు. ముఖ్యంగా జరిగే ఘటాల ఊరేగింపు ను ప్రారంభించారు శ్రీ సూర్య గిరి రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘటాల ఊరేగింపు శోభాయాత్రలో విచి త్ర వేషధారణతో కళాకారులు అబ్బురపరిచారు. డప్పుల దరువులు, బ్యాండ్ మే ళాలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు యువతీ యువకుల నృ త్యాలు అగ్నిగుండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సవాల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బిజెపి నాయకులు తల్లోజు ఆచారి, తుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్, ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి గళ్ళ రత్నం, మెక్కౌన్సిలర్ రెడ్డి గళ్ళ సుమన్, బిజెపి రాష్ట్ర నా యకులు కాటం భాస్కర్ గౌడ్, బిజెపి కౌన్సిలర్ల యాదగిరి రెడ్డి తోపాటు తోపాటు ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గల ప్రజలు, జంటనగరాల నుండి పెద్ద ఎత్తున పాల్గొన్ని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం భవిష్యవాణి కార్యక్రమం నిర్వహించారు.



# రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి

## మాజీ మేయర్ బొర్రా మహేందర్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 12) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు పాడైపోయాయని మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ అన్నారు. గుంతల మయంగా మారిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులన్నీ గుంతల మయం కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులకు తెలపడంతో. మంగళవారం కార్పొరేషన్ పరిధిలో నీ ద్వారకా నగర్, బ్యాంక్ కాలనీ, యాదవ మిత్ర కాలనీ, షిర్డీ సాయిబాబా కాలనీ, వికాస్ నగర్ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ, సూర్యోదయ కాలనీ, బాలాజీ నగర్ కాలనీ బృందావన కాలని లలో అధికారులతో కలిసి రోడ్లను పరిశీలించామని తెలిపారు. వీలైనంత త్వరలో రోడ్లకు మరమ్మతులు చేయిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర , డి ఇ..జి. యాదయ్య ,ఏ ఈ..వి. రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 12)ః చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్లారెడ్డిగూడలో ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం భక్తులు ఘనంగా జరిపారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, ముడిమ్యాల సొసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ రాధిక వెంకటేష్, నాయకులు మాధవ్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కుమార్, శ్రీనివాస్, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు

మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 12) : పన్నుల వసూలలో అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ వెంకటేష్‌కు డీపీవో సురేష్ మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో గల తెలంగాణ అరకు పేరుతో నిర్వహిస్తున్న రిసార్ట్‌కు అనుమతులపై అక్రమాలకు పాల్పడ్డాడని ఫిర్యాదులు అందడంతో జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయం నుండి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డీపీవో ఓ ప్రకటనలో తెలిపారు.

సూర్య
www.suryaa.com



# కీసరలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

## 100 మీటర్ల త్రివర్ణ పతాకంతో దేశభక్తి గీతాల మేళ

**కీసర,మేజర్ న్యూస్ (ఆగస్టు 12):**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భాగంగా కీసర మండల్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కోల బాల్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులుగా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి లు కలిసి మంగళవారం 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని ఘనంగా నిర్వహించారు.

బీజేపీ పార్టీ నాయకులు, శ్రద్ధ గ్రూప్స్ ఆఫ్ కాలేజ్ కీసర యాజమాన్యం, సుమారు 300 పైచిలుకు విద్యార్థులు కలిసి 100 మీటర్ల త్రివర్ణ పతాకాన్ని పట్టుకొని మండల కేంద్రంలోని పురవీధుల గుండా దేశభక్తి గీతాల నడుమ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ, "స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే ఈరోజు మన స్వేచ్ఛ. ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం ఎగరాలి. యువతలో దేశభక్తి జ్వాల మరింతగా రగలాలి" అని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి పౌరుడు దేశభక్తిని మనసులో ముద్రించుకోవాలి. జెండా కేవలం వస్త్రం కాదు.. ఇది మన గౌరవం, మన అస్తిత్వం, మన స్ఫూర్తి" అని అన్నారు. ర్యాలీ విజయవంతం కు సహకరించిన కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల యాజమాన్యంకు, పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ గాలి సంపత్ యాదవ్, మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు రాగుల అశోక్ ముదిరాజ్, బోడ శ్రీనివాసరావు, మెట్టు కృష్ణ యాదవ్, మండల కన్వీనర్ కొల్కూరి నాగేష్ ముదిరాజ్, కొలిచెలిమి కృష్ణ, పొట్ట జంగయ్య, ఏలూరు సత్యనారాయణ, గోసుల శ్రీనివాస్, మండల ప్రధాన



కార్యదర్శులు నల్ల వెంకటరెడ్డి, అబ్ర బోయిన నాగరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శాలిని, దేశం రమేష్ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా స్పెషల్ అధికారి సిఇఓ సెర్ప్ దివ్యా దేవరాజన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా స్పెషల్ అధికారి సిఇఓ సెర్ప్ దివ్యా దేవరాజన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12): భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ క్షేత్ర స్థాయిలో అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా స్పెషల్ అధికారి సిఇఓ సెర్ప్ దివ్యా దేవరాజన్ అన్నారు. వ ం ం గ ళ వా ర వ ు ు హైదరాబాద్ నుండి అడికారులందరి తో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లా లో నిరంతర వర్షాల దృ ష్ట్యా భారీ వర్షాలు వస్తే అత్యవసర సమయాలలో అందరు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ సమన్వయము తో ముందుకెళ్లాలని అన్నారు. ఓవర్ ఫ్లో అవుతున్న చెరువులు, వాగులలో ప్రజలు వరద ప్రవాహాలు ఎక్కువగా ఉన్న చోట జాగ్రతలు పాటించాలని తెలిపారు. జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో చెరువులు కుంటలు వాగులు పొంగి పొర్లాటంతో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. వాగులు వంతెనల వద్ద ప్రమాదము పొంచి ఉన్న వాటి దగ్గరకు వెళ్లనీయకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, అధికారులకు ఆదేశించారు జిల్లాలో గల పాఠశాలల్లో రెసిడెన్షియల్ మరియు గురుకుల పాఠశాలల్లో వసతి గృహాలలో పైకప్పు నుండి వర్షం కారణంగా నీరు వచ్చినట్టయితే అధికారులు గమనించి వెంటనే



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు.

మరమ్మత్తులు చేపట్టాలని, పాత బడిన బవనాలను గుర్తించి ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరుగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటూ మురుగునీరు మరియు వర్షపు నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి రోగాలు ప్రబలకుండా వైద్య అధికారులు అందుబాటులో ఉండి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకొని అంటువ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వైద్య అధికారులకు ఆదేశించారు. ఆరోగ్యపరంగా వైద్య సిబ్బందిని అందుబాటు లో ఉండి మలేరియా వంటి జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త లు తీసుకోవాలని, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పట్టణాల లో, గ్రామాలలో శానిటేషన్, బ్లీచింగ్ చేయడం మున్సిపల్ కమిషనర్లు, ఏంపిడిఓ లు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారిగా అధికారులు వర్షాల కారణంగా జిల్లా లో చేస్తున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విడియో కాన్ఫరెన్సు హాలు నుండి అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ సుదీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళలా శక్తి కార్యక్రమం

దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 12): దోమ మండలకేంద్రం లో రైతు వేదిక నందు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా నూతనంగా అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, కిశోర బాలికలను, దివ్యాంగులను, సంఘాలలో చేర్పించడంపై గ్రామ సంఘాల పదాధికారులకు, వి.వో.ఏ లకు, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, వారిని సంఘాలలో చేర్పించి ఆర్థికంగా, సామాజికంగా ఎదిగే విధంగా చూస్తూ ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి అన్ని పథకాలను వారికి చేరే విధంగా ఈ సంఘాలు దోహదపడతాయి. ప్రతి గ్రామంలో వీరిని సోషల్ మ్యాప్ ద్వారా గుర్తించి నాలుగు రకాల సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. సంఘాలు ఏర్పాటు చేసి ఆన్లైన్ నందు ఎంట్రీ చేయడం జరుగుతుంది. ఈ విధంగా చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి లబ్ధిని పొందవచ్చును తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఏపీఎం శోభ , ఎంపీడీఓ గ్యామా , మండల విద్యాధికారి వెంకట్,దోమ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు ఇ. అనసూయ,గ్రామ సంఘం ఓబీ సభ్యులు,సీసీ లు లక్ష్మారెడ్డి, జంగయ్య,






నారాయణ,వి ఓ ఏ లు మండల మహిళా సమాఖ్య సిబ్బందిపాల్గొన్నారు.

## డ్రా ద్వారా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు ఎంపిక



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12):**
వికారాబాద్ జిల్లాలోని ఎస్టీ పేద విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సహాయ కలెక్టర్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరంనకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశం 1వ తరగతి ప్రవేశం కొరకు (4) గురు విద్యార్థులను డ్రా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కలెక్టర్ ఎం.సుదీర్ బాబు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.కమలాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జి.సుందర్ రాజు ఎస్.విక్రం సింగ్ మరియు జూనియర్ అసిస్టెంట్ ఏ.విజయ్ కుమార్ పాల్గొన్నారు. దీనిలో భాగంగా (4) సీట్లకు గాను ఈ క్రింది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపిక అయిన విద్యార్థులు :బాలికలు హర్ష వర్ధిని సాయి అన్గోత్, విస్లావత్ ప్రతిక్ష. బాలురు: కత్రావాత్ వైభవ్, పాత్లవత్ అభినందన్‌లు ఎంపిక అయ్యారు.

## జిపిఓల నియమకానికి ప్రణాళిక సిద్ధం చేయాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12): జిల్లాకు గ్రామ పంచాయతీ అధికారులు రాబోతున్నందున క్లస్టర్ వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో అన్ని మండలాల తహసీల్దార్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిపిఓల నియామకం జరుగబోతున్నందున మండలాలో క్లస్టర్ వారీగా గ్రామాలను గుర్తించి ఒక క్లస్టర్‌లో ఎన్ని గ్రామాలు ఉంటాయి, వాటిని గుర్తించి ప్రణాళిక లు సిద్ధం చేయాలనీ ఆదేశించారు. మండలాల తహసీల్దార్ లు అందరు మీ పరిధిలో ఉండే మీ సేవ సెంటర్ లను తనిఖీ చేయాలనీ, సెంటర్ లలో జరిగే పనులపై వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ వాసు చంద్ర, అన్ని మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

● ప్రజల భద్రతే మా ప్రాధాన్యత: శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న... సిఐ శ్రీనాథ్

**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):**
వినాయక ఉత్సవాలను సుఖసంతోషాలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్ తెలిపారు. మంగళవారం శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించనున్న నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ..
మండపాలు నిర్మించే సమయంలో విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక చవితి విశిష్టమైన పండుగ కావున, ఇతరులకు అసౌకర్యం కలగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి గణపతులను ప్రతిష్టించాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా నేరుగా తనను సంప్రదించవచ్చని, లేదా 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పండుగ జరపడం అందరి బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు దశరథ్, శశివర్ధన్ రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం పట్టణంలో

## మంచినీటి ఎద్దడి నివారణకు రూ 32. కోట్లు మంజూరు : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 12 ): మున్సిపాలిటీ నిఅన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం అని పట్టణంలో మంగళవారం అమృత్ 2,0 పథకం కింద వాటర్ ట్యాంకులు, పైపులైన్లు కోసం రూ .32 కోట్ల తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ. 600 కోట్లు రూపాయలు తీసుకొచ్చాను అని గుర్తు చేశారు. అదేవిధంగా ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం కోసంరూ. 189 కోట్లు కల్వకుర్తి అభివృద్ధి కోసం మరో 100 కోట్లు అవసరమైతే మరో 100 కోట్లు తీసుకొస్తానన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పది కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు, అదనంగా మరో రూ. 15 కోట్లు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.తనకు ఎవరిని కించపరచాల్సిన అవసరం లేదని, కల్వకుర్తి అభివృద్ధి తనకు చేతకాకపోతే ఒక లెటర్ రాసి ఇస్తే ఢిల్లీ నుంచి రూ. 50 కోట్లు తీసుకొస్తానని ఆచారి తనపై సవాల్ విసిరారని ఆయన చెప్పారు,ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర క్యాబినెట్ మొత్తం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో కొనసాగుతున్న భారీ ప్రాజెక్టుల నిర్మాణం తో పాటు, వివిధ అభివృద్ధి పనుల కోసం రాష్ట్రానికి రావాల్సిన విధుల కోసం తిరుగుతున్నారని ఇప్పటికీ కేంద్రం చిల్లి గవ్వ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని ఎమ్మెల్యే ఆరోపించారు. కల్వకుర్తి అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారాకోట్లాది రూపాయలు తీసుకొస్తున్న కనిపించడం లేదా అని ఆచారిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇద్దరం కలిసి ఢిల్లీకి వెళ్లి నిధులు తీసుకొచ్చి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేద్దామని ఆచారి కి ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ఒకరిని కించపరిచే ముందు ఆచారి భాష తీరు మార్చుకోవాలని హితువు పలికారు. పార్టీలకతీతంగా పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత తమ పార్టీకి దక్కిందన్నారు. దేనికైనా సహనం పాటించాలని సహనంతోనే పనులు జరుగుతాయని గడిచిన 20 నెలల్లో రాష్ట్రంలో ప్రభుత్వం అనేక అభివృద్ధి ,సంక్షేమ పథకాలు అమలు చేసిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 765 జాతీయ రహదారిని ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు కేంద్ర మత్రి నితిన్ గట్కరి,రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి తాను విన్నవించడం జరిగిందని, ప్రస్తుతానికి 765 హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి 4 లైన్ల రహదారిగా మార్చేందుకు కృషి చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారన్నారు. ఢిల్లీలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు కేంద్ర మంత్రిని ఒప్పించి నిధులు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, అసత్య ఆరోపణలు మాని కేంద్రం నుంచి పెద్ద మొత్తంలో నిధులు తీసుకొచ్చి అభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో రూ.25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు, రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని, పట్టణ అభివృద్ధికి శక్తి మేరా కృషి చేస్తానని, మన ప్రాంతవాసి ముఖ్యమంత్రి కావడం అదృష్టంగా భావిస్తున్నానని ,సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు సమావేశంలో పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,శ్రీపాతి శ్రీనివాసరెడ్డి, యాట నర్సహ, కిషన్ రెడ్డి, నిట్ట నారాయణ, రఘు రాములు,జగన్, వై వెంకటేశ్వర్లు గౌడ్, అనిత విజయ్, మెకానిక్ బాబా, గుర్రం కేశవులు, మానయ్య, దశరథం, గౌస్, రహీం, కరీం, ఖాదర్, శివలింగం వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



## అగ్రసేన్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

▶▶ సభ్యత్వ నమోదుపై విస్తృత ప్రచారం : అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగ్రసేన్ జయంతిని ఘనంగా నిర్వహించడంతో పాటు సభ్యత్వ నమోదుపై విస్తృత ప్రచారం చేయాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అన్నారు. ఇందుకు సంబంధించి మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025–27 కాలానికి కేంద్ర కమిటీ సభ్యులు, శాఖల ఆఫీస్ బేరర్ల రెండవ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఈ నెల 14న గురువారం సాయంత్రం 7 గంటలకు సికింద్రాబాద్ ప్యారడైజ్‌లోని అగర్వాల్ సమాజ్ బాంక్వెట్ హాల్‌లో జరుగుతుందని చెప్పారు. కేంద్ర కమిటీ, మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన విధంగా, సభ్యత్వ రుసుమును ఒక్కొక్కరికి రూ.350 నుండి 2 సంవత్సరాలకు రూ.21 కు తగ్గించడం, ఆ తర్వాత సభ్యత్వ రుసుమును మార్చడానికి , నిర్ణయించడానికి కేంద్ర కమిటీకి అధికారం ఇవ్వడంపై చర్చ జరుగుతుందని వివరించారు. కేంద్ర కమిటీ మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన విధంగా అగర్వాల్ సమాజ్ ఎన్నికలలో సెంట్రల్ యొక్క పదవీ విరమణ చేస్తున్న అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడికి శాఖల యొక్క పదవీ విరమణ చేస్తున్న అధ్యక్షుడికి ఓటు హక్కు కల్పించడంపై చర్చిస్తామన్నారు. కేంద్ర కమిటీ మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన విధంగా వ్యాపార సంస్థల యజమానులుగా ఉన్న అగర్వాల్ సమాజ్ సభ్యులకు తమ ఉద్యోగులకు ప్రివిలేజ్ కార్డులను జారీ చేయడానికి అనుమతి ఇవ్వడంపై కూడా చర్చ జరుగుతుందని వివరించారు.

## దేశభక్తి పుట్టినరోజు వేడుక

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : పుట్టి నెలరోజులైనా చిన్నారి దేశభక్తి చాటుకుంది. స్వతంత్ర దినోత్సవ వేళ, హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ కృష్ణ నగర్‌కు చెందిన రాజారావు మనవడు సైనిక దుస్తుల్లో తళుక్కుమన్నాడు. చేతిలో జాతీయ పతాకం, పక్కన బొమ్మ తుపాకి%ౌ% చూస్తూనే అందరి మనసులు దోచుకున్నాడు.

ఈ ప్రత్యేక ఆలోచన తాతయ్య రాజారావుదే. అమ్మ కల్యాణి, నాన్న సన్యాసిరావు, అమ్మమ్మ సత్యలత, మేనమామ యతిరాజు కలిసి చిన్నారిని అందంగా అలంకరించారు. జాతీయ పతాకం ఊపుతూ క్యూట్ స్మైల్ ఇచ్చిన చిన్నారి, చూసిన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ..

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. డివిజన్ లో మరింత మంది ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. మంగళవారం డివిజన్ కు చెందిన ఇద్దరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకోవడం సంతోషకరమని అన్నారు.

### స్తంభాలకు ఉన్న నెట్‌వర్క్, నెట్, కేబుల్ వైర్ల తొలగింపు

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. డివిజన్ పరిధిలోని ప్రేంనగర్, ఆనంద్‌నగర్ కాలనీ, ఓల్డ్‌సుల్తాన్‌నగర్ బస్తీలలో గల విద్యుత్ స్తంభాలకు ఉన్న నెట్‌వర్క్‌తో పాటు అక్కడ ఉన్న నెట్, కేబుల్ వైర్లను విద్యుత్ శాఖ సిబ్బంది మంగళవారం తొలగించారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులను స్థానికులు ప్రశ్నించగా విద్యుత్ సరఫరాపై ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి మరమత్తులు చేపడుతున్న క్రమంలో సిబ్బందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారాం చూపాలన్న ఉద్దేశంతో ఉన్నతిధికారులు 3 నెలల క్రితం సంబంధిత కంపనీలకు సమాచారం అంధించి స్తంభాలకు 15 అడుగుల క్రిందకు ఉన్న తమతమ వైర్లను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

### ● మాజి సర్పంచ్ టి.అనంతయ్య



**దోమ,మేజర్‌న్యూస్ (ఆగస్టు 12)ః**
దోమ మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామంలో గార్ధుల పెంటమ్మ గత కొన్ని నెలల క్రితం అనారోగ్యం కారణంగా హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చేరి చికిత్స పొంది కోలుకోవడం జరిగింది. వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద అప్లై చేయడం జరిగింది. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ఆదేశానుసారం మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కును రూ. 23,000 లను బాధితురాలు భర్త ఆయన గార్ధుల మైపాల్ కి గ్రామస్తుల సమక్షంలో మాజీ సర్పంచ్ టీ. అనంతయ్య ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందించే ప్రతి ఫలాలు అందాలని ఆయన చెప్పడం జరిగింది. ఇలాంటి పథకం వల్ల పేద ప్రజలకు వైద్య ఖర్చులకు సులభంగా అందుతుందని ఆయన అన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లా రెడ్డి,గోపాల్,సి. మైపాల్ ఎం. నర్సినీలు, శ్రీశైలం, శ్రీను,గ్రామ ప్రజలుసి ఎచ్ . నర్సింహా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పేదలకు వరం

### ● దోమ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బట్టోళ్ళ చిన్నయ్య.



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 12)ః
దోమ మండల పరిధిలో కొత్తపల్లి గ్రామని కి చెందిన బాధితులకు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో జంగం చెన్నయ్యకు 38,000రూపాయల చెక్కుల ను,బట్టోళ్ళ తిరుపతయ్యకు 28 వేల రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు చిన్న మల్లయ్య, బొంగు బాల్ రాజ్, రాజమోని మైబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# బషీరాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలకు న్యాయం గౌరవం దక్కేనా.?

● శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ విషయంలో ఏం జరిగింది..? ● తాండూర్ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మర్చిపోయారా.? ● ఆ చైర్మన్ పదవిపై వస్తున్న ఆరోపణలు నిజం ఎంత ?

**బషీరాబాద్, మేజర్ న్యూస్(ఆగస్టు 12):** బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలకు న్యాయం గౌరవం దక్కేనా అని కాంగ్రెస్ పార్టీలో ఒక వర్గం నుంచి ఆరోపణలు బలంగా వస్తున్నాయి. శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ విషయంలో ఏం జరిగింది అన్న ప్రశ్న ప్రజల్లో ప్రశ్నగా మారింది. గ్రామంలో ఒక కుటుంబానికి చైర్మన్ పదవి దక్కడంపై ఇతరులు మాకు అవకాశం ఇవ్వాలి ఇతరులకు అవకాశం రాదా ఇవ్వరా అన్న ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఎన్ని జాతరలు జరిగినా ఖర్చులు పోయిన లాభం రాకపోయినా గత మొత్తం ఆ ఒక్క కుటుంబం మాత్రమే చైర్మన్ పదవి శాసించింది మరి మిగతా వాళ్లకు ఇచ్చే అవకాశం ఉండగా ఇవ్వలేరా అన్న ప్రశ్న మిగిలిపోయింది. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎన్నికల సమయంలో కార్యకర్తలకు ఇచ్చిన హామీ ఏమైంది అన్న ప్రశ్న గాని మిగిలింది. ఎన్నికల సమయంలో వచ్చిన హామీ జెండా పట్టిన కార్యకర్తలకి నామినేటెడ్ పదవులు ఇస్తామని చెప్పిన ఎమ్మెల్యే మర్చిపోయారా అంటూ ఆ గ్రామంలో ఉన్న ఒక వర్గం తీవ్రంగా విమర్శలు గుప్పిస్తుంది. ఆ చైర్మన్ పదవిపై వస్తున్న ఆరోపణలు నిజమెంత..? అన్న ప్రశ్న ప్రజలు కొనుక్కు లేకుండా చేస్తుంది. శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ మిగతా వర్గాలకు ఇవ్వడం కుదరదా ఒక ఇంటికి పరిమితమా అని గ్రామస్తులు గుసగుసలాడుతున్నా రు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇస్తారా ఇవ్వరా. ఇవ్వని పక్షంలో ఆ వర్గంలో ఏం జరగబోతుంది అన్న ప్రశ్న పార్టీలో బలంగా వినిపిస్తోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్న పార్టీ జెండా పార్టీ జేజేలు కొట్టిన కార్యకర్తలకు గుర్తింపు దక్కదన్న సత్యం నిజం అవుతుందా అన్న ప్రశ్న బలంగా వినిపిస్తోంది.




# మీ కలలను సాకారం చేసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించండి

: జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు,12):** మీ కలలను నిజం చేసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవడం మీ చేతుల్లోనే ఉందని, క్రమశిక్షణతో, ప్రణాళికబద్ధంగా కృషి చేసి చదవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా విద్యార్థులకు సూచించారు. మంగళవారం మేడ్చల్ మండలం కిష్టాపూర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సంభాషిస్తూ వారి సబ్జెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కంప్యూటర్లు, ప్రయోగశాలలు (ల్యాబ్) అవసరమని తెలిపడంతో, అదనపు కలెక్టర్ ఆ సౌకర్యాలను త్వరగా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీలో ఉన్న మొత్తం విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మరమ్మత్తులు అవసరమో లేవో కూడా అడిగి తెలుసుకున్నారు. భోజన సౌకర్యాల విషయానికొస్తే, మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ సరఫరా జరుగుతున్నదా అని విద్యార్థులను అడిగి వివరాలు తెలుసు కొ ం న్నా ్ న ర ొ ు . ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్, ప్రిన్సిపాల్ సహా ఇతర అ ధి, కా ర ొ ు లు పాల్గొన్నారు.



విద్యార్థులను వసతులపై వివరాలు అడుగుచున్న అదనపు కలెక్టర్ రాధికా




# సీఎంఆర్‌ను మిల్లర్లు తక్షణమే అందజేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):** రబీ 2024–25 సీజన్‌కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్)ను మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలని, అలాగే ఖరీఫ్ మరియు రబీ 2025–26 సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో నిర్వహించిన రైస్ మిల్లర్ల జిల్లా సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు అఓఖీ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సమయానికి అందజేయాలని కోరారు. అలాగే మిల్లర్లు తమకు అప్పగించిన ధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా భావించాలని ఆయన మిల్లర్లకు సూచించారు. ఎఫ్‌సీఐ అధికారులు డెలివరీలకు అనుగుణంగా తగిన సంఖ్యలో గోదాములను ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలి అని పేర్కొన్నారు. గోదాముల్లో సరైన తరలింపు కోసం తగినంత మంది హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆయన కోరారు., అలాగే బియ్యం నిల్వ మరియు రవాణా సదుపాయం కలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో ,డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్ మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

## జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలోభగవద్గీత శ్లోకాలతో కూడిన సెటప్ బాక్స్‌పంపిణీ చేసిన భక్తుడు కుమ్మరి శ్రీనివాస్



**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు12)** జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో అక్కంపల్లి గ్రామనికి చెందిన కుమ్మరి చెన్నప్ప కుమారుడు కుమ్మరి శ్రీనివాస్ హిందూ దేవాలయాలలో భగవద్గీత శ్లోకాలతో కూడిన సెటప్ బాక్స్ ను మాజీ చేర్మెన్ రాఘవేందర్ రావు చేతుల మీదుగా పంపిణీ చేసిన భక్తుడు కుమ్మరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయం ప్రకారం గంటను దానం చేయడం అనేది ఒక పురాతన సాంప్రదాయం,ఇది శుభప్రదంగా భక్తితో కూడిన చర్యగా పరిగణించబ డుతుంది. ఆలయానికి గంటను సమర్పించడం ద్వారా, భగవద్గీత పారాయణం సమయం తదితర శ్లోకాలను వివరిస్తుంది అన్నారు,భక్తులు దేవునితో సంబంధాన్ని ఏర్పరచుకుంటారని,వారి ప్రార్థనలు దేవునికి చేరతాయని నమ్ముతారు. ఈ కార్యక్రమం పూజారికి కిషన్ రావు,సుదర్శన్ గౌడ్ తదితరులు ఉన్నారు,

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):** ట్రాన్స్ఫార్మర్ రిపేర్ చేసేందుకు వెళ్లి విద్యుత్ ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయిన కుల్కచర్ల మండల పరిధిలోని బిందెంగడ్డ తండాకు చెందిన గిరిజనుడు బాషా నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి అన్ని విధాలా ఆదుకుంటామని పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణంలో విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి,కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు,పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపిపి అంజిలయ్య గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా పరిగి ఎమ్మెల్యే

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):** దోమ మండలపరిధిలో ని రాకొండ గ్రామానికి చెందిన మజ్జిగ శివకుమార్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. శివకుమార్‌కు మెరుగైన వైద్యం అందేందుకు పరిగి ఎమ్మెల్యే – డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2,50,000 ఎల్‌వోసి మంజూరు చేయించి, స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కి శివకుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, ఎండిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

: జిల్లా సంక్షేమ అధికారి శారద పిలుపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఆగస్టు 12):** మాదకద్రవ్యాల నిర్మూలనలో అందరూ భాగస్వాములవ్వాలని జిల్లా సంక్షేమ అధికారి శారద కోరారు. ఈ నెల 13న ఉదయం 11.30 గంటలకు మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణి హాలులో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించనున్నట్టు మంగళవారం ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. శారద మాట్లాడుతూ –"డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నా తోడు ఎవ్వరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా కృషి చేస్తాను. డ్రగ్స్ విక్రయం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వారిని సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తాను. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న సంకల్పానికి నేను భాగస్వామిని అవుతాను" అని ప్రతిజ్ఞ చేయాలని ప్రతి ఒక్కరినీ కోరారు.

# తాండూరు అభివృద్ధి కోసం సీఎంను కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ

● అదనపు నిధులు ఇవ్వాలని కోరిన ఎమ్మెల్యే బుయ్యని ● సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

**తాండూరు,మేజర్ న్యూస్(ఆగస్టు12):** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల కోసం అదనపు నిధులు ఇవ్వాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం నాడు హైదరాబాద్ నగరంలోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో సీఎంను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కలిశారు. వివిధ పనులకు సంబంధించి నిధులు కావాలి అని ఎమ్మెల్యే సీఎం ను కోరారు. ముఖ్యంగా తాండూరు పట్టణ సమీపంలోని కాగ్నా నది నుండి తాండూరు పట్టణం కు మంచి నీరు అందించే పైప్ లైన్ పనుల పునరుద్ధరణ కోసం యాభై కోట్ల రూపాయలు, తాండూరు పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారంగా ఇరవై ఐదు కోట్ల రూపాయలు ఇవ్వాలి అని కోరారు. అలాగే మరికొన్ని అభివృద్ధి పనుల కోసం నిధులు ఇవ్వాలి అని ఎమ్మెల్యే



సీఎంను కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

సీఎంను కోరారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, త్వరలో నిధులు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదలు చెప్పారు.

# విరాసత్ చేయడం లేదని తహసిల్దార్ కార్యాలయంలో యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నం..



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):** వారసత్వంగా వచ్చిన భూమిని విరాసత్ చేయడానికి తహసిల్దార్ కార్యాలయంలో నిరాకరించడంతో అసహనానికి గురైన నందకుమార్ (28) యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడు. వివరాల ప్రకారం... కుల్కచర్ల మండలం పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన కామునిపల్లి రాములు కు కుల్కచర్లలో అసైన్మెంట్ భూమి సర్వే నెంబర్ 626/6, 626/1లో 8ఎక్కరాలు కలిగి ఉన్నాడు. 2019లో రాములు మరణించాడు. కాగా వారసత్వం రాములు భార్య నర్సమ్మ కు విరాసత్ చేసేందు కు 2025 జూన్ 23న భూభారతి పోర్టల్ లో దరఖాస్తు చేసుకున్నారు. విరాసత్ చేయాల్సిందిగా కోర్టు నుండి ఆర్డర్ కాపీ కూడా తెచ్చుకోగా అధికారులు పట్టించుకోకుండా ఎన్నో సార్లు కార్యాలయం చుట్టూ తిరిగిన తమకు రిజిస్ట్రేషన్ చేయడం లేదని అసహనానికి లోనైనా యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. అప్రమత్తమైన చుట్టుపక్కల వారు గమనించి పెట్రోల్ బాటిల్ తీసుకొని రక్షించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు బాధితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. దీనిపై తహసిల్దార్ వివరణ కోరగా ఇట్టి సర్వే నెంబర్లపై పిఓటి ఉందని ఉంది. కావున ఇట్టి దరఖాస్తును ఆర్డిఓకి పంపించడం జరుగుతుందని చెప్పారు.



ఆత్మహత్య యత్నానికి ప్రయత్నిస్తున్న యువకుడు

# మేడ్చల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## లారీ చక్రాల కింద పడి వ్యక్తి దుర్మరణం





మృతుడు మధు (ఫైల్ ఫోటో

**మేడ్చల్ మేజర్ న్యూస్, ఆగస్టు 12 :** మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి -44పై మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వెనుక నుంచి వచ్చిన లారీ బైకును ఢీకొట్టడం తో బైక్‌పై ప్రయాణి స్తున్న వ్యక్తి లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి జిల్లా వేమూరు మండలం చంపాడు గ్రామానికి చెందిన కేసాని మధు (50) బతుకుదెరువు కోసం మేడ్చల్‌కు వలస వచ్చాడు. కేఎల్ఆర్ వెంచర్‌లో నివాసం ఉంటూ, మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలోని 'సంప్రీ న్యూట్రిషియన్స్' కంపెనీలో పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి విధులకు వెళ్లిన మధు, విధులు ముగించుకొని మంగళ వారం ఉదయం 8.45 గంటల సమయంలో ఇంటికి బైక్‌పై బయలుదేరాడు. మేడ్చల్‌లోని వివేకానం ద విగ్రహం వద్దకు రాగానే వెనుక నుండి అతివేగంగా వచ్చిన లారీ బైక్ కుడివై పు హ్యాండిల్‌ను ఢీకొట్టింది. దీంతో మధు వాహనం నుండి కిందపడి లారీ చక్రా ల కిందకు వెళ్లిపోయాడు. ఫలితంగా ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక ఎన్నికల్లో ముదిరాజుల శక్తిని చాటుదాం : నీలం మధు పిలుపు



**మేడ్చల్, మేజర్ న్యూస్ ఆగస్టు,12):** మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ గ్రామంలో నిమ్మల కృష్ణ గార్డెన్స్ వేదికగా ముదిరాజుల మహాసభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ముదిరాజులు హాజరై సభను విజయవంతం చేశారు.సభకు ముఖ్య అతిథిగా నీలం మధు ముదిరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముదిరాజుల భవిష్యత్ కార్యాచరణ, రాజకీయ ప్రాధాన్యం, స్థానిక ఎన్నికల్లో తీసుకోవాల్సిన నిర్ణయాలపై పలు సూచనలు చేశారు. ముదిరాజుల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, బీసీ-డి నుండి బీసీ-ఏలోకి వర్గీకరణ మార్పు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించామని తెలిపారు.ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని, అన్ని సంఘాలతో కలసి నడిస్తేనే న్యాయం సాధ్యమని నీలం మధు ముదిరాజు స్పష్టం చేశారు. ముదిరాజుల హక్కులు, అభివృద్ధి కోసం రాజకీయ జేఏసీ మేధావులతో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా ఎల్లమ్మ దేవత బోనాలు



**కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు12):** కొందుర్గు మండల కేంద్రం శివారులో ఉన్న ఎల్లమ్మ దేవత బోనాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొత్త దేవాలయాన్ని నిర్మాణం చేస్తున్న సందర్భంగా దేవతను ఆలయం పక్కన ఏర్పాటు చేశారు. బోనాల సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం బోనాలతో మహిళలు పురవీధుల గుండా ఉరేగింపుగా బయలుదేరారు. బోనాలతో దేవాలయానికి చేరుకున్న మహిళలు అమ్మ వారిని ఏర్పాటు చేసిన ప్రదేశంతో పాటు కొత్తగా నిర్మాణం చేస్తున్న దేవాలయం చుట్టూ ప్రదిక్షలు చేసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గౌడ సంఘం నాయకులు ఎల్లమ్మ దేవతకు కల్లు ఘటాన్ని సమర్పించారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయ కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య,వివిధ పార్టీల నాయకులు కందుకంల రాములు గౌడ్, కావలి యాదయ్య, కె దశరథం, కొమరబండ శ్రీశైలం, ఈ జగన్ గౌడ్, గుండమళ్ల జగదీశ్వర్ గౌడ్, కావలి లక్ష్మయ్య, ఈశ్వరయ్య గౌడ్,జి అనిల్ గౌడ్,జి నరేందర్ గౌడ్, ఈసరి సత్యనారాయణ, కె బాల్‌రాజ్, టి శేఖర్, భరత్, నందు గౌడ్, రాజు గౌడ్, సిద్దు గౌడ్, భరత్ గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెగిపోయిన విద్యుత్ వైర్‌కు మరమ్మత్తులు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):** జల్ పల్లి నుంచి గౌస్ నగర్ వెళ్లే మార్గంలో 11కేవి విద్యుత్ లైన్ వైర్ తెగిపోయి, పెను ప్రమాదం తప్పిందని పహాడీ షరీఫ్ ఏఈఎల్‌వి సత్యనారాయ ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. జల్ పల్లి సబ్ స్టేషన్ నుంచి గౌస్ నగర్ వెళ్లే 11కేవి విద్యుత్ లైన్ నుంచి వైరు తెగిపోయిందని, సోమవారం రాత్రి 7 గంటలకు స్థానికుల ద్వారా సమాచారం అందిందని, వెంటనే గౌస్ నగర్ కు లైన్ మెన్ లు నవీన్, ఆరిఫ్ లతో కలిసి వెళ్లి పరిశీలించగా, జల్ పల్లి చెరువు వద్ద విద్యుత్ వైర్ కింద పడి ఉంది. వెంటనే గౌస్ నగర్‌కు జల్ పల్లి నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేసి, ఖూబా కాలనీ లైన్ నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని తెలిపారు. మరుసటి రోజు మంగళవారం ఉదయం జల్ పల్లి సబ్ స్టేషన్ నుంచి గౌస్ నగర్ కు వెళ్లే 11కేవి విద్యుత్ లైన్ మరవత్తులు పూర్తి చేశామని అన్నారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తెగిపోయిన లైన్ కు మరమ్మత్తులు చేశామని అన్నారు.

# బీజేపి నాయకుల ముందస్తు అరెస్టు



కేశంపేట పోలీసుల అదుపులో బీజేపి నాయకులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12):** హైదరాబాద్‌లోని పెద్దమ్మతల్లి గుడి వద్ద ఇటీవల జరిగిన సంఘటనకు నిరసనగా హిందూ సంఘాలు, బీజేపి పార్టీ ఆద్వర్యంలో చలో పెద్దమ్మతల్లి గుడి కుంకుమ అర్చన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో బీజేపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చే శారు. మంగళవారం ఉదయమే మండలానికి చెందిన బీజేపి నాయకులు పసుల నర్సింహ్మా యాదవ్, కంచుకోట మహేశ్, కర్రెడ్ల నరేంద ర్ రెడ్డి, కల్వకోల్ తిరుపతి, దాసరి యాదయ్య, కోఠి, మహేశ్, సురేశ్, మల్లేషలను పోలీసులు అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

# తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ

- పోలీసు బందోబస్తుల మధ్య సమావేశం
- కంపెనీని తొలగించాలని గ్రామస్తుల ఆందోళన
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు

వినతి పత్రం అందజేసిన మీర్జాపూర్ గ్రామస్తులు

**పూడూర్ మేజర్ న్యూస్ (ఆగస్టు 12)**: పూడూర్‌మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఓ కంపెనీ ఏర్పాటుకు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ గందరగోళంగా కొనసాగింది. మంగళవారం మేస్సర్స్ సుందర్ సింథటిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆవరణంలో నూతన కంపెనీ ఏర్పాటు చేసేందకు ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్‌లింగ్యానాయక్ పలువురు ఈధికారుల సమక్షంలో నిర్వహించారు. అయితే నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణంలో నిజమైన గ్రామస్తులు ఎవ్వరు లేరని ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తులే ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. కంపెనీని వ్యతిరేకించే గ్రామస్తులను సమావేశానికి రాకుండా అడ్డుకున్నట్లు వారు తెలుపుతున్నారు. నిజమైన రైతులను అభిప్రాయాలు అడకుండా కేవలం కంపెనీలో పని చేసే వారిని అభిప్రాయ సేకరణ తీసుకొని తూతూమంత్రంగా సమావేశాన్ని ముగించారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా సుందర్ సింథటిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో తయారుచేసే రెసిన్ కళ్ళల్లో మంటలు చూపు మందగమనం,చర్మంపై దద్దుర్లు సాయంత్రం గాలి కాలుష్యం ఏర్పడుతుందని మీర్జాపూర్ గ్రామస్తులు జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సింథటిక్ కంపెనీ వల్ల పంట పొలాలలో పువ్వులు కూరగాయ పంటలపై నల్లటి మసిలాంటి దుమ్ము ఏర్పడి దిగుబడి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా అదరపు కలెక్టర్ కు కంపెనీని ఆపాలని వినతిపత్రం అందజేశారు. ఈ కంపెనీ కారణంగా అనారోగ్య సమస్యలు పంట దిగుబడి లేక



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

రెండు రకాలుగా నష్టపోతున్నట్లు గ్రామస్తులు ఆందోళన చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్ అన్ని అంశాలపై సుదీర్ఘ పరిశీలన అనంతరం చర్యలు చేపడతామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శరత్ చంద్ర, ఎమ్మార్వో భరత్ కుమార్ గౌడ్ ఇండస్ట్రియల్ జిఎం మహేష్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కంపెనీ వద్దంటూ అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మీర్జాపూర్ గ్రామస్తులు

# హిందువుల మనోభావులు దెబ్బ తీస్తేరుకోం

## మండల బాజాపా కార్యదర్శీ జి.మల్లేశ్‌యాదవ్



పోలీసులు అరెస్టు చేసిన బాజాపా నాయకులు

**మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు12)** హిందువుల మనోభావాలు దెబ్బ తీస్తే ఊరుకునేది లేదనీ,హిందు దేవి,దేవతలను అవమానిస్తే అక్త పాతాలు ప్రవహిస్తాయనీ మర్పల్లి భాజాపా నాయకులు హెచ్చరించారు. బంజారహిల్స్‌లో ఉన్న పెద్ద మ్మ దేవలయాల విగ్రహాలకు కుంకుమ అర్చన చేయడానికి వెళ్థున్న బాజాపా నయాకులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అనిభాజాపానయకులు ఆగ్రయించారు. నేడు ప్రతి వారికి హిందువులంటే చులకనగా మారిందనీ ఈ దేశంలో ఉంటూ ఇక్కడి కట్టు బాట్లు,ఇక్కడి తిండి తింటూ ఇక్కడి దేవతలను దేశాన్ని అవమానంగా మాట్లాడడం ఫ్యాషన్‌గా మారిందని వారు పేరోక్నారు. ఈకార్యక్రమంలో నాగయ్య,లక్ష్మన్, శ్రీధర్‌రెడ్డి, మధూకర్,శ్రీకాంత్,గోపాల్,చంద్రశేకర్‌లు పాల్గన్నారు.

# నిమజ్జనానికి సురక్షిత ఏర్పాట్లు చేయాలి

## శామీర్‌పేట చెరువును పరిశీలించిన డీసీపీ కోటిరెడ్డి



చెరువును పరిశీలిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 12)**:వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని డీసీపీ కోటిరెడ్డి ఆదేశించారు. రాబోయే వినాయక చవితి, నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో మంగళవారం ఆయన సీఐ శ్రీనాథ్‌తో కలిసి శామీర్‌పేట పెద్ద చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ, చెరువు పరిసరాల్లో తగిన లైటింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ మళ్లింపులకు స్పష్టమైన మార్గ సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో పోలీస్, వాలంటీర్ల బృందాలు 24 గంటలు విధుల్లో ఉండేలా చూడాలని, ప్రజల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు కల్పించాలని, అలాగే అత్యవసర వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని అధికారులతో అన్నారు.

# ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురాలి

## 75 మీటర్ల బారీ జాతీయ పతాకంతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**మేడ్చల్,మేజర్ న్యూస్( ఆగస్టు 12):** స్వాతంత్ర్య వజ్రోత్సవాల శోభను మరింతగా చాటేందుకు ఎల్లంపేట్ మున్సిపాలిటీ, రావల్‌కోల్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 75 మీటర్ల పొడవైన జాతీయ పతాకం తో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా, బీజేపీ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు పట్లోళ్ళ విక్రం రెడ్డి మాట్లాడుతూ, "దేశ ప్రజలు ఐక్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందు తుంది. ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం ఎగురుతూ దేశభక్తి స్ఫూర్తిని కలిగించాలి" అన్నారు. పహల్గమ్ దాడి తరువాత ఆపరేషన్ సిందూర్‌లో ప్రత్యర్థి స్థావరాలపై విజయవంతమైన దాడి దేశ ఐక్యతకు నిదర్శనమని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, బీజేపీ



జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ మండల మాజీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షులు ఎక్కల దేవి శ్రీశైలం యాదవ్, యువమోర్చా నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, బీజేపీ నాయకులు దేవేందర్ రెడ్డి, కంచుగంట మహేష్, ఉష గారి బాబు, హరిబాబు రెడ్డి, పుష్ప మల్లారెడ్డి, బిక్షపతి, కొరుపటి రమేష్ ముదిరాజ్, ఎ. కృష్ణ, ఆంజనేయులు కురుమ, చుక్క బాబు, గోపాని ప్రభాకర్, బిక్షపతి ముదిరాజ్, శ్రీరాములు యాదవ్, నరేందర్ రెడ్డి, ప్రభుదాస్ గౌడ్, యువజన సంఘం నాయకులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మున్సిపల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముువ్వన్నెల జెండా ఔనత్యాన్ని చాటే విధంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

## - బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్

**ఘటకేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 12) :** మన జాతీయ జెండా పట్ల మరింత గౌరవాన్ని పెంపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం హల్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై మూడు రంగుల జెండాను ఎగురవేయాలని సూచించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో మంగళవారం బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు జాతీయ గిరిజన మోర్చా కార్యవర్గం సభ్యులు నానావత్ బిక్కు నాయక్, ఇతర నాయకులతో కలసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అక్కడి నుండి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ ముువ్వన్నెల జెండా ఔనత్యాన్ని చాటడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొంగళ్ళ బాలేష్ కురుమ, ధారావత్ తౌర్యనాయక్, రాజా రమేష్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు కనికా చారీ, గిరి, గౌరిగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కోన మల్లేష్, రేతి వెంకటేష్, కార్యదర్శులు గంజి వంశీ కుమార్, బండారు రవీ శంకర్, నూతన మిశ్రా, రాధా, కవిత సోషల్ మీడియా ఇన్చార్జిలు అనిల్ చారి, నాయకులు పల్లె బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ విగ్రహం నుంచి రామాలయం వరకు రోడ్డు మరమ్మతులు చేయాలి

- కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన

మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):** మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ దేవరయంజాల్‌లో గుంతలతో దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం దేవరయంజాల్ మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,



తూముకుంట కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతిను మున్సిపల్ కార్యాలయంలో కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోల్డ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేవరయంజాల్ మెయిన్ రోడ్డు, ప్రధాన చౌరస్తా ు ఎన్టీఆర్ విగ్రహం నుండి రామాలయం వరకు గుంతలు పూడ్చి లేదా కొత్త రోడ్డు వేయాలి. అలాగే మహాలక్ష్మి కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి" అని కోరారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు

- సద్వినియోగం చేసుకోవాలి
- ఎంయల్‌హెచ్‌పీలు ప్రమేద్, రసూల్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 12 ):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెద్దేముల్ మండల ఎంయల్‌హెచ్‌పీలు ప్రమేద్, రసూల్‌లు అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల అడ్కిచెర్ల సబ్ సెంటర్‌లో నిర్వహించిన టీబీ ముక్త్ భాతర్ అభియాన్ కార్యక్రమానికి వారు పాల్గోని మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ తొమ్మిది సబ్ సెంటర్‌లల్లో నిర్వహించడం జరిగిందన్నారు. పెద్దేముల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 45 వేల మంది జనాభా ఉండగా , అందుల్లో 12వేల మంది జనాభాకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుల్లో ఎక్స్ రే కొరకు 1800 లు. రక్తపోటుకు 2350, మధుమేహంకు 834, క్యాన్సర్‌కు 110. తదితర రోగుల సంఖ్య 6906 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాలల్లో నిర్వహించు టీబీ ముక్త్ అభియిన్‌పు ప్రతి ఒక్కరు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.



పెద్దేముల్ మండల అడ్కిచెర్లలో ఏర్పాటు చేసిన టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమం

రక్తపోటు, హెచ్ఐవి, మదుమేహం, మధ్యపానం, ఆల్కహల్, దూమ పానం, డయాలసిన్, క్యాన్సర్, బరువు తక్కువ ఉన్నవారు , 60 సంవత్సరాలు పై బడిన వంటి వారికి తదితర వ్యాధుల గురించి అవగాహణను వైధ్యెలు కల్పించారు. ఈ వ్యాదులల్లో టీబీ లక్షణాలు ఉన్నవారికి కళ్లే పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎక్స్ రే కోరకు ప్రభుత్వ ఆసుపత్రికి పంపిచడం జరుగుతుందన్నారు. వ్యాది నిర్ధారణ అయితే 6 నెలల వరకు ఉచిత మందులు , రోగుల పోషణ కొరకు రూ.1000 ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రతి వారం అన్ని గ్రామాలల్లో అవగాహణ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రత్యేక సిబ్బందిని కూడ ప్రభుత్వం నియమించడం జరుగుతుంద న్నారు. సలువురికి పోషక ఆహర కిట్లను వైధ్యులు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో సూప్రవైజర్ సుగుణ, ల్యాబ్ టెక్నీషన్ సంతోష్, ఏఎన్ఎం, ఎంపీహె చ్ఓలు హరిశంకర్, సమాదానం, ఆశ కార్యకర్తలు స్వరూప, సావిత్రిబాయి,ప్రమీలతో పాటు గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# 14, 15న పెద్దేముల్ తండాల్లో ... ఆంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్థంబ ప్రతిష్టాపన మహోత్సవం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 12):

పెద్దేముల్ మండల కేంద్రంలోని పెద్దేముల్‌తండాల్లో ఈ నెల 14, 15 తేదిలల్లో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిస్టాపనతో పాటు, ధ్వజస్థంబ కార్యాక్రమం నిర్వహించటం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పెద్దేముల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ ప్రస్తుత టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలియచేశారు. ఈ నెల 14న (గురువారం) ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, మరియు నవగ్రహల ప్రతిష్టాపన , నయ్యాధిపవాస , స్వస్తి వాచకం ,గణపతి పూజ, అఖండ దీపారాధన, మాతృకాపూజ, అంకురారోపనం, రక్షా బందనం, అవాహిత దేవత హోమంతో పాటు తదితర కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ నెల 15న ( శుక్రవారం) నాడు ధ్వజస్థంబ ప్రతిష్టాపన, న్యాస యంత్రాస్థాపన, మూర్తి ప్రతిష్ట , విసర్జనం, ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణతో పాటు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1గంటకు భక్తులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. కావున, భక్తులు అధిక సంఖ్యలో తీర్థ ప్రసాదాలు స్వీకరించి , భగవత్ కృపకు పాత్రులు కావాలని కోరుచున్నారు.



## మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం ఆశయాలను కొనసాగిద్దాం..

- మాజీ సర్పంచ్ వీరప్ప
- గాజీపూర్‌లో ఘనంగా ఎర్ర సత్యం వర్ధంతి



పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 12): పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో మంగళవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామస్థులు, ముదిరాజ్‌లు ఘనంగా నిర్వహించారు. ఆయన ఫోటోకు పూల దండలు వేసి జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాజీపూర్ మాజీ సర్పంచ్ తలారీ వీరప్ప మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. పేదలకు ఎర్ర సత్యం అన్న ఎనలేని సేవలు చేశారని, నేటికి ఆయనను పలు గ్రామాలల్లో దేవునితో సమానంగా కొలుస్తారన్నారు.150 సంవత్సరాల క్రితం పండుగల సాయన్న ముదిరాజ్, 28 సంవత్సరాల క్రితం ఎర్ర సత్యం మురిరాజ్‌ను పెత్తందారులు, వారి అక్రమ దందాలు సాగ నివ్వడని కోపంతో పథకం ప్రకారం హతం చేశారని గుర్తు చేవారు. అలాంటి మహ నాయకుడు నేడు ప్రజల్లో ఉంటే ఎంతో మంది పేదలకు మేలు జరిగేదన్నారు.ఎప్పుడు పేదలకు అండగా ఉంటే వ్యక్తి ఎర్ర సత్యం అన్న అని గుర్తు చేశారు. ముదిరాజ్‌లు అంటే ధర్మానికి, న్యాయానికి ఉంటారన్నారు. రాబోవు రోజుల్లో గాజీపూర్‌తో పాటు పెద్దేముల్ మండలంలోని ప్రతి గ్రామంలో ఎర్ర సత్యం వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించేల కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు నియోజక వర్గ ముదిరాజ్ నాయకుడు అబ్బని బస్సయ్య, చెర్ల రాములు ముదిరాజ్, జగన్ ముదిరాజ్, బుడుసుకాడి ఆంజి ముదిరాజ్, అన్న సారం వెంకటప్ప యావద్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ముగిసిన రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు...



శామీర్ పేట, మేజర్ న్యూస్(ఆగష్టు12): శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధ నోత్సవాలు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంగళవారం ఘనంగా ముగిశాయి. మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గాయత్రీమహాక్షేత్రంలో రాఘవేం ద్రస్వామి 354వ ఆరాధనోత్సవాలు ఆలయ వ్యవస్థాపకులు,వాక్ బ్రహ్మ డాక్టర్‌ఎస్వీఎల్ఎన్.మూర్తి అధ్వర్యంలో కన్నుల పండువగాజరిగాయి. కర్నాటక రాష్ట్రం బెంగుళూరు నుంచి వేదబ్రాహ్మణులు వచ్చి గతమూడు రోజులుగా పూజలు నిర్వహించారు. ఉదయం నిర్మాల్య విసర్జన, పాలపంచామృతాభిషేకం, పాదపూజ, కనకాభిషేకం, తులసి అర్చన, హస్తోదకము,తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం పల్లకీ సేవ, రథోత్సవం, అష్టావధాన సేవ,కుష్మాండ్ బలి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. స్వామివారి ఆరాధన ఉత్సవాలకు ఆలయ ట్రస్టు సభ్యులు, మండలంతో పాటు నగరం నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

- జీవన నైపుణ్యాలు,లింగ సమానత్వంపై వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ అవగాహన శిబిరాలు
- గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అవగాహన శిబిరం ప్రారంభం
- ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ బాల వరలక్ష్మి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):**

బాలికల కోసం ప్రత్యేక శిబిరాల ను నిర్వహిస్తూ,జీవన నైపుణ్యాలు,లింగ సమానతపై వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ అవగాహన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ బాల వరలక్ష్మి అన్నారు. కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో“గల్స్ ఫర్ చేంజ్ -పర్ ప్లేస్” పేరుతో 10 రోజుల పాటు నిర్వహించే కార్యాచరణాత్మక శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాయిస్ 4 గర్ల్స్ సంస్థ విశ్వసించేది సమాజంలో మార్పు అనేది కేవలం బాలికలతోనే సాధ్యమని, బాల్యంలో సరైన మార్గదర్శనం లేకపోతే,వారు బాలికలుగా ఎదిగిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ సంస్థ భావిస్తోందని అందుకే, ప్రతీ సంవత్సరం బాలికల కోసం రెండు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలోజిసిఎంఓ సునీత, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఐశ్వర్య, హరిప్రియ, పూజ, అంజలి, సంజన, మల్లీశ్వరి,పూజిత, స్రవంతి,మహాలక్ష్మి, మానస,పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థినులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలుస్తున్న సీఎం సహాయ నిధి - ఎమ్మెల్యే మల్లారెడ్డి



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):**

పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉంటుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం అలియాబాద్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బాలమణి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, “ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు వరం. ఏ పేద కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల చికిత్స మానుకోవాల్సిన పరిస్థితి రాకూడదు. ఈ పథకం ద్వారా వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు పెద్ద సహాయం అందుతుంది. ప్రతి గ్రామంలోనూ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ముందుకు వచ్చి అర్హులైన వారికి ఈ పథకాన్ని అందించాలి. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ చేరేలా కృషి చేయాలి” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సరసం మోహన్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏక రూప దుస్తులు పంపిణీ చేసిన మండల విద్యాధికారి వెంకట్




దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 12):

దోమ మండల పరిధిలోని బట్ల చందరం ప్రాథమిక పాఠశాల నందు టై, బెల్ట్, ఐడి కార్డ్, 2 జత ఏక రూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం పాఠశాలయందు విద్య అధికారి వెంకట్ పలు రికార్డులు, రిజిష్టర్లు, మధ్యాహ్న భోజనని పరిశీలించి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు అమర్నాథ్, పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్ పీ రఘుసింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.